# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్టాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 252 | హైదరాబాద్ | ఆదివారం | 26- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


# నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

- గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక
- అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు.. అనర్హులకు చోటు దక్కొద్దు
- పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- గ్రామానికో అధికారి చొప్పన పథకాల అమలుకు ఆదేశాలు

2 లో



# పద్మపురస్కారాలు ప్రకటించిన కేంద్రం

- 139 మందికి పద్మ పురస్కారాలు వారిలో ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ
- కళల రంగంలో బాలకృష్ణను వరించిన పద్మభూషణ్
- ప్రజావ్యవహారాల్లో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ వరించింది

**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**

భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ మిగతా 2లో...



# లక్ష్యం దిశగా దేశం పయనం

- ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం
- విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం
- జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**

ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు.. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి మిగతా 2లో...



# కేంద్రం నిధులిస్తోంది.. మోడీ ఫోటో పెట్టాల్సిందే

- ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు
- రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే
- లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక



**కరీంనగర్,ప్రజాక్షేత్రం:**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫొటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు భాజపాలో చేరిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు. 'ఎప్పుడు ఎన్నికలు జరిగినా మిగతా 2లో..

# పూణేలో వణికిస్తున్న అరుదైన వ్యాధి

- పెరుగుతున్న కేసుల సంఖ్య

**ముంబై,జనవరి25(ప్రజాక్షేత్రం:**

మహారాష్ట్రలోని పూణేలో అరుదైన వ్యాధి కలకలం రేపుతోంది. గులియన్ బారే సిండ్రోమ్ అనే నాడీ సంబంధిత వ్యాధి విజృంభిస్తోంది. ఈ వ్యాధి బారినపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ఒక్క పూణేలోనే దాదాపు 73 మంది ఈ ప్రమాదకరమైన మెదడు వ్యాధి బారిన పడ్డారని సమాచారం.. వీరిలో 47 మంది పురుషులు, 26 మంది స్త్రీలు ఉన్నారు. 14 మందిని వెంటిలేటర్లపై ఉంచినట్లు రాష్ట్ర ఆరోగ్య అధికారులు తెలిపారు. వ్యాధి ఒక్కసారిగా పెరగడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తోంది. మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారులు



ఇంటింటికీ వెళ్లి వ్యాధి సోకిన వారిని గుర్తిస్తున్నారు. ముందస్తుగానే ప్రజల్లో అవగాహన కలిపిస్తోంది. ఇంతకీ గులియన్ బారే సిండ్రోమ్ ఎలా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు ఎలా ఉంటాయనేది ఇక్కడ తెలుసుకుందాం..గులియన్ మిగతా 2లో...

# అదనపు న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం




**హైదరాబాద్(ప్రజాక్షేత్రం:**

తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ మిగతా 2లో...

# నేడు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంక్షలు విధించిన పోలీసులు



2 లో

# పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

- మండలానికో గ్రామం ఎంపిక చేసి అందచేత
- గ్రామసభలో లబ్దిదారులు హాజరయ్యేలా చూడాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఆదేశాలు



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతీ మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. జాతీయ పర్వదినమైన గణతంత్ర దినోత్సవంనాడు ఈ పథకాలను ప్రారంభిస్తున్న మిగతా 2లో..

# నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

**హైదరాబాద్,జనవరి25(ప్రజాక్షేత్రం:**

గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్దిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్దిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్దిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ది చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు పక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు. గత పదేళ్ళుగా దొడ్డ బియ్యం ఇచ్చారు.. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని అనుకుంటున్నానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. భారతదేశంలో రికార్డు స్థాయిలో పంటలు పండించింది తెలంగాణ రైతాంగం అని అన్నారు.

దేశంలోనే రూ.7525 కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం.. 21వేల కోట్ల రైతు రుణమాఫీ, 3వేల కోట్ల రైతు భీమా కట్టామని తెలిపారు. రేపట్నుంచి రాహుల్ గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని రైతు భరోసా అమలు చేయబోతున్నా మని అన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికీ రైతు భరోసా ఇస్తున్నాం.. 40 వేల కోట్లు ఒక్క సంవత్సరంలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పద్మపురస్కారాలు ప్రకటించిన కేంద్రం

మెదటిపేజీ తరువాయి

భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుంది. కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.

తెలుగు సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు పద్మ అవార్డు ప్రకటించింది. కళల రంగంలో బాలకృష్ణకు (ఏపీ) పద్మభూషణ్ అవార్డు వచ్చింది. తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను (ప్రజావ్యవహారాలు) పద్మశ్రీ వరించింది.

మిరియాల అప్పారావు (కళలు-ఏపీ), కేఎల్ కృష్ణ (సాహిత్యం-ఏపీ), మాడుగుల నాగఫణిశర్మ (కళలు-ఏపీ), పంచముఖి రాఘవాచార్య (సాహిత్యం-ఏపీ) పద్మశ్రీ అవార్డు వచ్చాయి.

కన్నడ నటుడు అనంతనాగ్‌కు (కళలు), తమిళ నటుడు అజిత్ కుమార్ (కళలు), తమిళ సీనియర్ నటి శోభనకు(కళలు), మహారాష్ట్రకు చెందిన శేఖర్ కపూర్ (కళలు), కేరళ హాకీ క్రీడాకారుడు శ్రీజేష్, ఢిల్లీకి చెందిన బబేక్ దేబ్రయ్ (సాహిత్యం), మహారాష్ట్రకు చెందిన మనోహర్ జోషి (ప్రజావ్యవహారాలు), బీహార్ నుంచి సుశీల్ కుమార్ మోదీ (ప్రజావ్యవహారాలు) పద్మభూషణ్ వచ్చాయి.

### పద్మ అవార్డులు వచ్చింది వీరికే..

జరోనస్ మాశెట్టి.. బ్రెజిల్, వేదాంత గురువు
షేఖా ఏజే అల్ సబాహ్, కువైట్, యోగా
నరేన్ గురుంగ్, నేపాల్, జానపద గాయకుడు
హర్వీందర్‌సింగ్, హర్యానా, పారా ఒలింపియన్ గోల్డ్‌మెడల్ విన్నర్
భీమ్ సింగ్ భవేష్, బిహార్, సామాజిక కార్యకర్త
పి దక్షిణా మూర్తి, పుదుచ్చేరి, డోలు విద్వాంసుడు
ఎల్ హంగ్‌థింగ్, నాగాలాండ్, వ్యవసాయం
బేరు సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్, జానపద గాయకుడు
హరిమన్ శర్మ, హిమాచల్ ప్రదేశ్, ఆపిల్ సాగుదారుడు
జుమ్డే యోమ్‌గామ్ గామ్లిన్, అరుణాచల్ ప్రదేశ్, సామాజిక కార్యకర్త
విలాస్ దాంగ్రే, మహారాష్ట్ర, హోమియోపతి వైద్యుడు
వెంకప్ప అంబానీ సుగటేకర్, కర్ణాటక, జానపద గాయకుడు
నిర్మలా దేవి, బిహార్, చేతి వృత్తులు
రాధా బహిన్ భట్, ఉత్తరాఖండ్, సామాజిక కార్యకర్త
జోయ్నచరణ్ బతారీ, అసోం, థింసా కళాకారుడు

## కేంద్రం నిధులిస్తోంది.. మోడీ ఫోటో పెట్టాల్సిందే

మెదటిపేజీ తరువాయి

కరీంనగర్ కార్పొరేషన్ భాజపానని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ భారాస నేతలు నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నేను నిధులు తీసుకొస్తే.. వాళ్లు పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులను దారిమళ్లిస్తే.. కొట్లాడి మరీ అడ్డుకున్నానని అన్నారు. కరీంనగర్ కోసం ఎంత కష్టపడినప్పటికీ నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా దూరంపెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు అర్థమైంది. భారాస పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారు' అని బండి సంజయ్ దుయ్యబట్టారు. రేవంత్‌కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. 'రేవంత్‌కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే చేస్తున్నారు. రేవంత్ పనిలో కొత్తదనం ఏమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం అవినీతి ఎక్కడకు పోయింది? కేసీఆర్‌ను జైల్లో ఎందుకు వేయడం లేదు? రేపే అరెస్ట్ అని ఇంకా ఎన్ని రోజులు అంటారు? ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? గ్రీన్ కో కంపెనీ నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు ముట్టాయ్. దావోస్‌కు రెండుసార్లు పోయినా.. పెట్టుబడులపై స్పష్టత లేదు. శ్వేత పత్రం విడుదల చేయాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## నేడు హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్,జనవరి25(ప్రజాక్షేత్రం:**

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో ఆదివారం ట్రాఫిక్ అంక్షలు అమల్లోకి రానున్నాయి. సిక్రింంద్రాబాద్ పరేడ్ గ్రాండ్స్‌లో రిపబ్లిక్ డే, రాజ్ భవన్ ఎట్ హోం కార్యక్రమాల దృష్ట్యా ట్రాఫిక్ అంక్షలు విధించనున్నారు. జనవరి 26న ఉదయం 7.30 గంటల నుంచి 11.30 వరకు సిక్రింంద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు రాజ్ భవన్ పరిసరాల్లో పోలీసులు ట్రాఫిక్ అంక్షలు విధించారు.పంజాగుట్ట, గ్రీన్‌ల్యాండ్స్, బేగంపేట్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ మార్గంలో వచ్చే వాహనాదారులు ప్రత్యామ్నాయ మార్గ్గాల్లో వెళ్లాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. పరేడ్ గ్రౌండ్స్ పరిసర ప్రాంతాలైన టివోలీ ఎక్స్ రోడ్స్, ఎ÷-లాజా ఎక్స్ రోడ్స్ మార్గాలను మూసివేయనున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రయాణికులు కాస్త ముందుగా బయల్దేరి రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని పోలీసులు సూచించారు.

## జాతీయ 15 ఓటర్ల దినోత్సవం

- నాంపల్లి ఎమ్మార్వో జి దేవసింగ్



**నాంపల్లి జనవరి 25(ప్రజాక్షేత్రం):**

నాంపల్లి మండలంలో ఓటర్ల దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ నాంపల్లి ఎం ఆర్ ఓ జాతీయ 15వ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం నాంపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ దేవ సింగ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అధికారులు, విద్యార్థులు ఎమ్మార్వో కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ, ఓటు హక్కు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ.. 18 సంవత్సారాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో పథకాల ప్రారంభం

మెదటిపేజీ తరువాయి

నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషాద్రి, చంద్ర శేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్ , పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. రేపు, 26 వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపీఓ టీమ్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు ఈ రోజు సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతీ గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

## పూణేలో వణికిస్తున్న అరుదైన వ్యాధి

మెదటిపేజీ తరువాయి

బారే సింద్రోమ్ కండరాల కదలికను నియంత్రించే నరాలను ప్రభావితం చేస్తుంది. ఇది కండరాల బలహీనత, కాళ్లు ,లేదా చేతుల్లో సంచలనాన్ని కోల్పోయేలా చేస్తుంది. మింగడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా మారుతుంది. ముఖ్యంగా రోగనిరోధక వ్యవస్థ, నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే, ఈ వ్యాధి లక్షణాలు పరిశీలించినట్టయితే, కాళ్లు , చేతుల్లో బలహీనత మొదలువుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందికి దారి తీస్తుందని చెబుతున్నారు. ఇది సాధారణంగా సంక్రమణ తర్వాత అభివృద్ధి చెందుతుందని వివరించారు. అయితే, ఈ కేసులు ప్రపంచ వ్యాప్తంగా నమోదవుతున్నాయని తెలిసింది. .కానీ ఒకే సారి పూణెలో కేసుల సంఖ్య పెరగడంతో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ కేసులలో ఎక్కువగా నగరంలోని సింహగర్ రోడ్ ప్రాంతంలో కనుగొన్నారు. అయితే, ఈ వ్యాధి ఒక వ్యక్తి నుండి మరొకరికి సోకదని చెబుతున్నారు.. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించదు. ఇది కొత్తగా నిర్ధారణ అయిన వ్యాధి కాదు, దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు సూచించారు. అయితే, ఈ వ్యాధికి ఖచ్చితమైన కారణం ఇంకా తెలియదని కూడా చెప్పారు. పూణే మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్య విభాగం బాధిత రోగుల నుండి సేకరించిన నమూనాలను పరీక్ష కోసం పంపింది.

## అదనపు న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం

మెదటిపేజీ తరువాయి

ఇ.తిరుమలదేవి, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావుతో హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్. మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించార

## విమానాశ్రయ దుర్ఘటనపై పురంధేశ్వరి పరిశీలన

**రాజమహేంద్రవరం,ప్రజాక్షేత్రం:**

రాజమహేంద్రవరం విమానాశ్రయంలో జరుగుతున్న టెర్మినల్ భవన నిర్మాణ పనుల్లో ఇనుప కడ్డీలు ఊడిపడిన నేపథ్యంలో ఎంపీ పురందేశ్వరి ఘటనా స్థలిని పరిశీలించారు. ఘటనపై అధికారులతో సమీక్షించారు. కూలిన సమయంలో అదృష్టవశాత్తూ కార్మికులు లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు. నిర్మాణ పనులు చేస్తున్న చెన్నై రెనాటస్ ప్రాజెక్ట్స్ ఎండీ మనో పూసప్పన్, వైఎస్ ప్రెసిడెంట్ కరు బాకరన్, ప్రాజెక్టు డీజీఎం శరవణన్‌లను.. ఘటనపై ఎంపీ నిలదీశారు.ఈ విషయంపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో మాట్లాడినట్టు చెప్పారు. ఇప్పటికే విమానయాన శాఖ అధికారులు, ఐఐటీ నిపుణుల బృందం విచారణ చేస్తోందని తెలిపారు.

## లక్ష్యం దిశగా దేశం పయనం

మెదటిపేజీ తరువాయి

అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం' అని రాష్ట్రపతి తెలిపారు.ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. ఆ÷ాడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం - 1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ÷ాజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది. తొలి గణతంత్ర దినోత్సవం నాటికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ భారత రాష్ట్రపతిగా ఉన్నారు. రాజ్యాంగం అమలైన తర్వాత ఆయన ప్రస్తుత పార్లమెంట్ దర్బార్ హాల్‌లో రాష్ట్రపతిగా ప్రమాణం చేశారు. ఐదు మైళ్ల పొడవున సాగిన పరేడ్ తర్వాత, ఆయన ఇర్విన్ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అప్పటినుంచి ప్రపంచ దేశాల కూటమిలో సంపూర్ణ స్వతంత్ర దేశంగా భారత్ చేరింది.

## సీసీ రోడ్లు నాణ్యవంతంగా పూర్తి చేయాలి

- 33 వార్డుల్లో 43 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లకు భూమి పూజ
- ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి జనవరి 25(ప్రజాక్షేత్రం):**

వనపర్తి పట్టణంలోని 33 వార్డుల్లో 33 కోట్లతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణ పనులను నిర్దేశిత సమయంలో గా నాణ్యవంతంగా చేపట్టాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. శనివారం పట్టణం లోని 33 వార్డుల్లో సీసీ రోడ్లకు ఆయా వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్య ంలో భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వనపర్తి పట్టణం దినదినాభివృద్ధి చెందుతోందని అన్నారు. వార్డుల్లో మంచినీటి సమస్య రాకుండా మునిసిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వీధి దీపాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆరవ వార్డుకు చెందిన లియాఖత్ అలీ ఇటీవల మక్కాను సందర్శించుకుని వచ్చిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. రామాలయం సమీపం



లో 27 వ వార్డుకు చెందిన భయ్యా శేఖర్ ఏర్పాటు చేసిన చాట్ బండారును ప్రారంభించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చందర్ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కమిషనర్ పూర్ణచందర్ ఆయా అవార్డుల కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్వేతా రవీందర్ రెడ్డి గార్ల పెళ్లి రోజు వేడుక



**నాంపల్లి జనవరి 25(ప్రజాక్షేత్రం):**

నాంపల్లి మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు ఏడు దొడ్ల శ్వేతా రవీందర్ రెడ్డి దంపతుల యెక్క పెళ్లి రోజు వేడుక శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని తన నివాసంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నాంపల్లి మండలానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొని వారిని పుల దండ, శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల బి ఆర్ ఎస్ ఎస్ టి సెల్ అధ్యకులు సపవత్ సర్దార్, నరసిములగూడెం మాజీ సర్పంచ్ బాల్గురి విష్ణు వర్ధన్, నాంపల్లి మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు యండి జహంగీర్, నాంపల్లి మండల బి ఆర్ ఎస్ ప్రచార కార్యదర్శి కోన్ రెడ్డి ఏడుకొండలు, మండల బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కార్యదర్శి టేకులపల్లి లింగుస్వామి, బి ఆర్ ఎస్ మండల నాయకులు జెల్లల సైదులు,రాపోతు సత్యనారాయణ, విరమల్ల భిక్షం గౌడ్, సగర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహ భరితంగా వాలీబాల్ పోటీలు..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 25 ( ప్రజాక్షేత్రం):**

శనివారం మెథడిస్ట్ యూత్ ఫెలోషిప్ అన్నసాగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్ ను సంఘ కాపరి పాస్టర్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో 20 టీంలు పాల్గొన్నారు. కార్యక్రమానికి కోయిర్ మాజీ ఎంపీటీసీ అనిత సంపత్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ఇలాంటి క్రీడలు యువతకు మానసిక శరీరక ఉల్లాసాన్ని ఇస్తుందని తెలియజేశారు. ఆటలో గెలుపు ఓటములు సహజమే అని యువతను ప్రోత్సహించారు. అలాగే ఈ టోర్నమెంట్ కు సహకరించినవారు. జి.బుగ్గయ్య టి. దినకర్, అయుబ్ లు సాయం చేశారు. ఓర ఓరిగా జరిగిన ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి వికారాబాద్ టీం, రెండో బహుమతి జైదుపల్లి టీం, మూడో బహుమతి జినుగుర్తి టీంలు గెలుపొందారు. గెలుపొందిన వారికి మెదటి బహుమతి 5000 రూపాయలు ఒక ఫీల్డ్ ఇవ్వబడ్డది, రెండవ బహుమతి 3000 రూపాయలు ఒక ఫీల్డ్, మరియు మూడో బహుమతి వెయ్యి రూపాయలు ఒక సీల్డ్ ఇవ్వబడ్డది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి. అన్నగారు గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

## ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే అండగా ఉంటుంది

- టీయూడబ్ల్యూజే నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు పోలగోని లక్ష్మీకాంత్



**మునుగోడు జనవరి 25(ప్రజాక్షేత్రం):**

ప్రతి జర్నలిస్టుకు టీయూడబ్ల్యూజే అండగా ఉంటుందని టీయూడబ్ల్యూజే నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు పోలగోని లక్ష్మీకాంత్ అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మునుగోడు మండల కేంద్రంలోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న చండూరు మండల నమస్తే తెలంగాణ విలేకరి వరికుప్పల సురేష్‌ను టీయూడబ్ల్యూజే 143 జిల్లా కమిటీ సూచన మేరకు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలగొని లక్ష్మీకాంత్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా పండ్లు,బ్రెడ్ ప్యాకెట్ ను సురేష్ కు అందజేసి మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి జర్నలిస్టు కు సంఘం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 సంఘం మండల నాయకులు కోడి రాములు, మేడి అశోక్,దుబ్బ అనిల్, జిట్టగోని వెంకటేష్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తోనే మాదిగల భవిష్యత్తు

- ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని



**శాలిగౌరారం జనవరి 25(ప్రజాక్షేత్రం):**

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతులు రథయాత్ర రాత్రి తుంగతుర్తి నియోజకవర్గ శాలిగౌరారం మండలం కేంద్రానికి చేరుకుంది మండలంలో ఏర్పాటు చేసిన లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శన మండల సదస్సుకు కారుపాటి అంబేద్కర్ మాదిగ అధ్యక్షత జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగాశఎంఎస్పీ ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ హాజరై డా బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అనంతరం సభలో పాల్గొని మాట్లాడుతూ ఆగస్టు ఒకటి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్టాలు చేసుకోవచ్చు అని తీర్పునిచ్చింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలని మహాజన నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 07న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు వేల గొంతులు మండే మాదిగల గుండె చప్పుడు మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుంచి ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని హైదరాబాద్ చేరుకోవాలని పిలుపునిస్తున్నాం...ఈ రథయాత్రకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు జమ్ము రమేష్,ఎరుకుల సంఘం జిల్లా నాయకులు కూతాడి సోమయ్య మండల నాయకులు సుల్తాన్ వెంకన్న బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు కల్లూరి నాగరాజు గౌడ్ యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్ యాదవ్ బేడ బుడిగే జంగం జిల్లా నాయకులు పర్వతం అంజనేయులు ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ కళాకారుల కవాతు ఉమ్మడి జిల్లా ఇంచార్జీ కాటపాక శంకర్, గాయకురాలు చెరుకు మల్లికా పాలడుగు అంజి, మహిళా కళా మండలి ఉమ్మడి జిల్లా ఇంచార్జీ దాసరి రాణి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో రోడ్డు నెట్వర్క్ అభివృద్ధిలో ప్రమాదపు మూలమలుపులు లేకుండా భూమిని సేకరించాలి

- అభివృద్ధి చేసే రోడ్డు నెట్వర్క్ శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి
- ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు
- మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో సర్వేనెంబర్ 10, 45, 78, 359 భూముల పరిశీలన
- నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల రక్షనే ప్రధానం
- రెవిన్యూ అధికారులతో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు జనవరి 25(ప్రజాక్షేత్రం):**

మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్మించే కొత్త రోడ్లలో ప్రమాదపు మూలమలుపులు లేకుండా చూడాలని, మూలమలకుల వద్ద భూమి అవసరమైతే సేకరించాలని ప్రవీణాధికారులకు సూచించారు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయంలో భద్రతతో కూడిన నాణ్యమైన రోడ్డు నెట్వర్క్ రూపొందించడానికి అవసరమైతే భూమిని సేకరించాలన్నారు అనంతరం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఆర్డీవో ఎమ్మార్వో తో కలిసి ప్రభుత్వ భూములను పరిశీలించారు మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ భూమి ప్రజా అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, అందరి ప్రయోజనాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేసుకుంటూ వెళ్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను రికవరీ చేయాలని చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఎమ్మార్వో నరేందర్ లను ఆదేశించారు నియోజకవర్గ కేంద్రంలోని 78, 359 సర్వే నెంబర్లలో వున్న భూమిని రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు ఎంత ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది, ఎంత మిగిలి ఉంది, కబ్జాకు గురైన భూమిని రికవరీ చేసి ఇంటిగ్రేటెడ్ పాఠశాల, ప్రభుత్వ జూని యర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ శాఖల భవనాల నిర్మాణాలన్నీ ఒకే చోట ఉండే లా నిర్మించుకోవడానికి ప్రభుత్వ భూమి అవసరం అన్నారు.. అనంతరం సర్వేనెంబర్ 359 ని పరిశీలించి కబ్జా అయిన భూమిని రికవరీ చేయాలని ఆర్డీవో ని ఆదేశించారు...

ఈ సర్వే నెంబర్ లలో ఉన్న భూములపై సర్వే చేయించి కబ్జాకు గురైన వాటిని రికవరీ చేస్తూనే ఉన్నవాటిని హద్దులునిర్ణయించివాటిని కాపాడాలన్నారు.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి రూ.50వేలకోట్లు కేటాయించాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు
- అభివృద్ధి ముసుగులో ఈ ప్రాంత వనరులను దోచుకునే వ్యూహంపై ప్రజలు ఉద్యమించాలి.
- ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి ప్రత్యామ్నాయ విధానాలు' విశాఖ సదస్సులో పలువురి ఉద్ఘాటన



**విశాఖపట్నం, జనవరి 25(ప్రజాక్షేత్రం):**

ఉత్తరాంధ్ర జిల్లాల్లో సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి, ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి రూ.50వేల కోట్లను ప్రభుత్వం కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసూవు డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం (ఎవికె)లో సిపిఎం విశాఖపట్నం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.లోకనాథం అధ్యక్షతన జరిగిన ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి ప్రత్యామ్నాయ విధానాలు' అన్న సదస్సులో వివిస్సార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. వనరులను దోచుకునే అభివృద్ధి తమకు వద్దని మానవాభివృద్ధి కోసం సిపిఎం ప్రత్యామ్నాయ విధానంతో పోరాడుతుందన్నారు. వచ్చే ఫిబ్రవరి1 నుంచి 3 వరకూ నెల్లూరులో సీపీఎం 27వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో విజయవాడ, కర్నూలు, విశాఖలో ప్రాంతీదు సదస్సు లు నిర్వహించడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధిపై నడుస్తోన్న చర్చ ప్రజలకు కావాల్సిన ప్రత్యామ్నాయ విధానంపై తమ పార్టీ కృషిచేస్తుందన్నారు. ఏపి అంటే అమరావతి, పోలవరం కాదని సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు వికేంద్రీకరణ జరగాల్సి వుందన్నారు. విధ్వంసం నిజమే.. కానీ గత ఐదేళ్లు రాష్ట్రంలో విధ్యంసపాలన జరిగిందని పంద్రబాబు చెబుతున్నారని అది నిజమేనన్నారు. కూటమి పాలనలోనూ రాష్ట్రంలో మహా విధ్వంసం జరుగబోతుందని శ్రీనివాసరావు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 విజన్ పేరుతో ఉత్తరాంధ్రలో మౌలిక వసతులు కల్పించే పేర ప్రజలకు అవసరం కోసం కాకుండా ఇక్కడ అటవీ, ఖనిజ, సముద్ర సంపదలను కార్పొరేట్లకు దోచి పెట్టే ప్రణాళిక సిద్ధమైందని విమర్శించారు. బాబు విజన్ 2047లో కకొన్ని సమస్యలు ప్రస్తావన లేదని, అసలు మనుషుల శ్రమనే గుర్తించలేదన్నారు. వ్యాపారులకు ఎంత వేగంగా దగ్గరవ్వలనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ఉందన్నారు. ప్రజల ఆదాయాలు పెంచి కొనుగోలు శక్తిని పెంచడం లేదని దేశ వ్యాప్తంగా పలు నివేదికలు చెప్పారన్నారు. మానవాభివృద్ధి నివేదికలు చూస్తే దేశంలో నెంబర్ వన్ స్థానం లో కేరళలో ఉందని, గుజరాత్ ఎక్కడో 14వ స్థానంలోనూ, ఆంధ్రప్రదేశ్ 9వ స్థానంలో ఉందన్నారు. సంపదలు పెరుగుతున్నా ప్రజలకు చేరడం లేదన్నారు. గడచిన 35 ఏళ్ల సంస్కరణలు తీవ్రమైన అసమానతలు పెంచాయన్నారు. విశాఖ ప్రాంతానికి ఆర్థిక రాజధాని అని చెప్పిన బాబు దావోస్ ఐదురోజుల పర్యటనలో ఒక్క ఐటి కంపెనీనైనా తెచ్చాడా? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర 52, తెలంగాణ 41ఎంఓయూలు చేశాయన్నారు. చంద్రబాబు చెప్పి పి-4 విధానంతో సహజ వనరులైన గాలి, వెలుతురు, భూమి, నీరు, రైతుల పొలాలను తీసుకుని సోలార్ విద్యుత్ గ్రీస్ ఎనర్జీ తయారు చేసి ప్రజలే నే అమ్మేస్తారని ఆందోళన చెందారు. వ్యవసాయం పునాదిగా పరిశ్రమలు రావాలే తప్ప దాన్ని దెబ్బతీసి పరిశ్రమలు రావని, ఉపాధి లభించదన్నారు. ఈ సెమినార్ లో రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీర్ ఇరిగేషన్ ఎస్ ఈ యు నారాయణ రాజు నీటి ప్రాజెక్ట్ లపై వివరించగా ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఏ అజ శర్మ ఉత్తరాంధ్ర వెనుకబాటుకు కారణం ప్రత్యామ్నాయ విధానం పై వివరించారు. ఉత్తరాంధ్ర జిల్లాల సిపిఎం కార్యదర్సులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఓటు

- ఓటు హక్కు దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.
- ఓటు ద్వారా ప్రజలు సమాజంలో అవసరమైన మార్పులను తీసుకురావచ్చు
- ప్రతి పౌరుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి.. తాహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్
- పెద్దేముల్లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**పెద్దేముల్ జనవరి 25(ప్రజాక్షేత్రం):**

ప్రజాస్వామ్యానికి మూలస్తంభం ఓటు, ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని పెద్దేముల్ తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్ వెల్లడించారు. శనివారం జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పెద్దేముల్ మండల కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, మండల వివిధ శాఖల అధికారులు రోడ్ల వెంబడి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహ ముందు కార్యక్రమా ఉద్దేశించి తాసిల్దార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రజాస్వామ్యానికి






మూల స్తంభం ఓటు అని స్పష్టం చేశారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి హక్కు మాత్రమే కాదు, బాధ్యత కూడా అని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశాలలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ద్వారా సమాజంలో మార్పులు తీసుకురావచ్చు అని అభివర్ణించారు.కాగా ఓటు హక్కు ఒక బలమైన ఆయుధం, ఓటును డబ్బులకు ఆశపడి అమ్ముకుంటే ఐదు సంవత్సరాలు మీరు రాజకీయ నాయకుల చేతిలో కీలుబొమ్మలుగా మారతారని స్పస్తీకరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సింగ్ రావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిహెచ్ఎం సునీ త, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అక్క మహాదేవి, ఉపాధ్యాయులు సంధ్యారాణి, రెవెన్యూ రికార్డు అసిస్టెంట్ మహేష్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ మధు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనది
# 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోండి


- ఓటు హక్కును సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోండి
- జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్




**నంద్యాల,జనవరి 25 (ప్రజాక్షేత్రం):**

ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతి ఓటరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణుచరణ్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డిఆర్ఓ రామునాయక్, నంద్యాల,ఆత్మకూరు,డోన్ రెవెన్యూ డివిజనల్ అధికారులు విశ్వనాథ్, నాగజ్యోతి,నరసింహులు, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని ఓటు హక్కును ప్రతి ఒక్కరు సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. 1947 సంవత్సరంలో మన దేశంతో పాటు ఆఫ్రికన్, ఏషియన్ దేశాలకు కూడా స్వాతంత్రం వచ్చినప్పటికీ భారతదేశంలో ఉన్నటువంటి అతి పెద్ద ప్రజాస్వామ్యం ఏ దేశానికి లేదని ఇందుకు దేశ పౌరులను మనందరం గర్వపడాలన్నారు.ఇలాంటి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో భారత ఎన్నికల సంఘం కృషి ప్రశంసనీయమని జెసి తెలిపారు.1950లో భారతదేశ జనాభా 30 కోట్లు అయినప్పటికీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో కూడా భారత ఎన్నికల సంఘం శాంతియుతంగా, సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిందన్నారు.బ్యాలెట్ పత్రాలకు బదులుగా 2003-04 సంవత్సరాలలో ఈవీఎంలను ప్రవేశపెట్టి పట్టిష్టవంతంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ ఎన్నికలను నిర్వహిస్తోందని జెసి తెలిపారు.75 సంవత్సరాల క్రితం భారత ఎన్నికల సంఘం స్థాపించబడి తనదైన శైలిలో మెరుగులు దిద్దుకుంటూ 99 కోట్ల మంది ఓటర్లు ఉన్నప్పటికీ ప్రశాంతంగా ఎన్నికలు పూర్తి చేసి ప్రజాస్వామ్య ప్రతిష్టతకు దేశ పౌరులుగా గర్వపడాలన్నారు.18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఓటర్ల జాబితాలో నమోదు కావాలని సూచించారు.అనంతరం యువ ఓటర్లకు, సీనియర్ సిటిజనులకు ఎపిక్ కార్డులు పంపిణీ చేశారు. అంతకుముందు ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని,ఓటు హక్కుకు ఉన్న విలువను ఓటర్లు తెలుసుకొని ఓటు హక్కు ను వినియోగించు కోవాలని ప్రజలందరిచేత జాతీయ ఓటర్ల ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లాధికారులు, అన్ని నియోజకవర్గాల ఈఆర్వోలు,ఏఈఆర్ఓలు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 4న కొత్తపల్లి మాణిక్యేశ్వరి మాత ఆలయంలో మహా గాయత్రి యజ్ఞం



**శంకర్ పల్లి జనవరి 25(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మండల కొత్తపల్లి గ్రామంలో వెలసిన మాణిక్యేశ్వరి మాత ఆలయంలో పాదుక ప్రతిష్ట 20 వ వార్షికోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 4న రథసప్తమిని పురస్కరించుకుని మహా గాయత్రి యజ్ఞం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయ ఆవరణలో కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక పోస్టర్ రిలీజ్ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి డా. హరి శంకర్, లింగారెడ్డి, రామ్ రెడ్డి, ఆంజనేయులు, భారలింగం, విశ్వం చారి, మాణిక్యం చారి, లింగారెడ్డి, నర్సింలు, ఆనందం, హన్మంత్ రెడ్డి, పెంటయ్య, దారం ప్రభు, దారం వెంకటేష్, శైలజ ఆగిరెడ్డి, భూషణం, నర్సింలు గౌడ్, రామచంద్రయ్య, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

## కేతపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ

- చేసిన ఉపాధ్యాయుడు గాదేపాక వేలాద్రి



**నాంపల్లి,జనవరి 25(ప్రజాక్షేత్రం):**

ఈరోజు కేతేపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నూతనంగా ఉపాధ్యాయుడిగా వచ్చిన గాదేపాక వేలాద్రి తన మొదటి వేతనంతో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మల్లికార్జున గారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుడిగా పని చేస్తూ సామాజిక సేవ చేయడం చాలా సంతోషకరమైన విషయమని అభినందనలు తెలియజేశారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో చేరే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సైదులు, ఉపాధ్యాయురాలు ఫాతిమా, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు నక్క యుగేందర్, యుటిఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ,మాజీ సర్పంచ్ యాదయ్య,స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకులపల్లి నరేష్ ఎడ్ల కృష్ణయ్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం





**శంకర్ పల్లి జనవరి 25(ప్రజాక్షేత్రం):**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని షాబాద్ మండల మన్ మర్రి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించారు. కబడ్డీ, కోకో, రన్నింగ్, మ్యూజికల్ చైర్స్ పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, అనురాధ, ఉపాధ్యాయులు అశోక్, వెంకటమ్మ పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఆర్ కే పి అధ్యక్షులుగా ఎన్నికైన పామేనా మల్లేష్

- పామేనా మల్లేష్‌కు నియామక పత్రం అందచేసిన రంజిత్ ఓఫిర్




**మొయినాబాద్ జనవరి 25(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ రంగారెడ్డి జిల్లా అధ్యకులుగా ఎన్నికైన మూర్తుజగూడ గ్రామానికి చెందిన పామేనా మల్లేష్ (ఫిలిప్). శనివారం రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ అధ్యక్షులు రంజిత్ ఓపిర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పామేనా మల్లేష్ కి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గా నియమిస్తున్నట్లు నియామక పత్రం అందచేశారు. క్రైస్తవులను ఐక్యత గా నడిపించి, వారిని ప్రభు బోధలో భక్తులను నడిపిస్తూ శాంతిగా ఉండాలని ఆయన కోరారు. పామేనా మల్లేష్ మాట్లాడుతూ తనపైన నమ్మకంతో తనకి బాధ్యతను ఇచ్చిన రంజిత్ ఓఫిర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరంలో మొదటిసారిగా అడుగుపెట్టిన
## వై ఎస్ ఆర్ సి పి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు

**ఏలేశ్వరం,జనవరి 25 (ప్రజాక్షేత్రం):**

ప్రత్తిపాడు నియోజకవర్గ ఏలేశ్వరం నగర పంచాయతీలో మాజీ మంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు నగర పంచాయతీ నాయకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు..మొట్టమొదటిసారిగా ఏలేశ్వరం నగర్ పంచాయతీలో అడుగుపెట్టిన ముద్రగడగిరి బాబు, ముద్రగడ పద్మనాభములకు పార్టీనాయకులు ఘన స్వాగతం పలికారు.ముందుగా విఘ్నేశ్వర ఆలయంలో పూజానంతరం బాబా సాహెబ్ అంబేద్కర్,స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేశారు. అనంతరం నగర పంచాయతీ పార్టీ అధ్యక్షులు సిడగం వెంకటేశ్వరరావుని వారినివాసంలో మర్యాదపూర్వక కలిసారు. అనంతరం నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు పలు సంఘాల కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ముద్రగడగిరి మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి నగర పంచాయతీ పరిధిలో మొట్టమొదటగా ఈరోజు పార్టీ నాయకులను కార్యకర్తలను కలవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.నగర పంచాయతీ పరిధిలో అడుగడుగున తమకు స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గానికి ఏలేశ్వరం



నగర పంచాయతీ గుండె వంటిదని పార్టీ అభివృద్ధి,ప్రతిష్ట దిశగా పార్టీ శ్రేణులు కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా చూచించారు.పార్టీ కార్యకర్తలకు కష్టసుఖాల్లో మీ ఆప్తుడుగా,అండగా నేనుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.నగర పంచాయతీలో పలువురు ప్రముఖుల వద్ద ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోవింద్,సుంకర రాంబాబు, సామంతులసూర్యకుమార్,జువ్విన వీరాజు,వాగు బలరాం,బీశెట్టి అప్పలరాజు, గుడాల రాంబాబు,ఇజ్జనగిరిప్రసాద్,నియోజకవర్గం పరిధిలో పలువురు సర్పంచ్ లు,ఎంపీటీసీ సభ్యులు,పలువురు వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గవరపాలెంశ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారుని దర్శించికున్న రాజకీయ పార్టీ నేతలు,అధికారులు



**అనకాపల్లి,జనవరి 25(ప్రజాక్షేత్రం):**

గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారు పండగ మహోత్సవ సందర్భంగా.. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, టీడీపీ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ,తెదేపా రాష్ట్ర నాయకులు దాడి రత్నాకర్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర , వైస్సార్సీపీ నాయకులు మలసాల రమణా రావు, జిల్లా,మండలం అధికార్లు అమ్మవారును దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ గౌరీ పరమేశ్వరుల రథం యాత్ర ను ఎమ్మెల్యే కోణతాల రామకృష్ణ ప్రారం భించారు వారిని దేవస్థానం కమిటీ చైర్మన్ కొణతాల సంతోష అప్పారావు నాయుడు శాలువా తో సత్కరించి అమ్మవారి చిత్ర పటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మధంశెట్టి నీలబబు, చిన్నతల్లి,కొణతాల మురళీ, కొణతాల ప్రసాద్, కొణతాల శ్రీనివాసరావు,పీలా గొల్లబబు, బుద్ధ భూలోక నాయుడు, కొణతాల ఉమ,యల్లపు శ్రీను, దాడి బుజ్జి,పైలా గోపి,బొడ్డేడ మురళి, భానుచంద్రా, నంద్యాల గణేష్,ఎండపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా సుద్ధ తవ్వకాలు

- అక్రమ తవ్వకాలను గుర్తించిన మైనింగ్ శాఖ. నోటీసులు జారీ చేస్తామని మైనింగ్ ఎడి సత్యనారాయణ వెల్లడి.

**పెద్దేముల్ జనవరి 25(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో గల సర్వే నంబరు 39లో అక్రమంగా సుద్ధ తవ్వకాలు కొనసాగిస్తున్నారు.





ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా సుద్ధ తవ్వకాలు చేస్తున్నారు. ఈ క్రమంలో మైనింగ్ శాఖ అధికారులు నమ్మదగిన సమాచారం మేరకు సుద్ధ తవ్వుతున్న స్థలానికి చేరుకొని పరిశీలన చేశారు. అనంతరం మైనింగ్ శాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ.. అక్రమంగా సుద్ధ తరలిస్తున్న వ్యక్తులు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎవరైతే ప్రభుత్వ అనుమతులు లేకుండా సుద్ద తీశారో..అట్టివారికి నోటీసులు కూడా జారీ చేస్తామని వెల్లడించారు.

# ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతర్

- పొలంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లు
- నిర్లక్ష్యం వైఖరి వీడని పెద్దేముల్ ఏఈ
- రైతుల పట్ల శాపంగా మారిన ఏఈ రఘువీర్
- ఆందోళన చెందుతున్న రైతులు
- రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని పలువురు రైతులు అసంతృప్తి చేస్తున్నారు.

**పెద్దేముల్ జనవరి 25(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతుల పట్ల శాపంగా మారిన విద్యుత్ ఏఈ రఘువీర్. తమ పొలంలో విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో ఉన్నాయి, అక్కడ ప్రమాదం పొంచి ఉంది విద్యుత్ వైర్లు పైకి కట్టండి అని రైతు పలుమార్లు విన్నవించుకున్న తన మొండిపట్టు వీడడం లేదు.

సమస్య ఉంది అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఆదేశాలను లెక్కచేయడం లేదు. ఎప్పుడు ఏ క్షణాన వైర్లు తలకు తాకి ఏం ప్రమాదం జరుగుతుందోనని రైతులు బిక్కుబిక్కు మంటున్నారు. ఏ క్షణాన ఇలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే పెద్దేముల్ ఏఈ రఘువీర్ పైన కఠిన చర్యలు తీసుకోవాలని రైతు శ్రీనివాస్ డిమాండ్ చేస్తున్నాడు.



## ఆలూరు మండల పరిధిలోని ఆరికెరీ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ దారుణ హత్య



**కర్నూలు,జనవరి 25 (ప్రజాక్షేత్రం):**

అనేక పోరాటాల ఫలి తంగా 2006 లో వామపక్షాల మద్దతు తో తీసుకొచ్చిన జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం రాజకీయాలకు అతీతంగా వలసలు నివారించి ఉన్న గ్రామాలలోనే ఉపాధి చూపించే ఉద్దేశంతో వచ్చిన పథకం అలాంటి పథకంలో రాజకీయాలు జోక్యం చేసుకొని ఎవరు అధికారంలోకి వస్తే వాళ్ళ ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉండాలనే భావన తప్పు.అది ఒక ఉద్యోగం లాంటిది, దానికోసం రాజకీయ వేధింపులు ఆపాలిఉపాధిహామీ పనులు చేయించేందుకు వెళుతుండగా ఫీల్డ్ అసిస్టెంట్‌ను వేటకొడవలితో హత్యకు పాల్పడిన గుర్తుతెలియని దుండగులు.

## నేడు వికారాబాద్ మంద కృష్ణ మాదిగ రాక..

- ఎం ఎస్ పి సీనియర్ నాయకులు గుట్టకింద రవి కుమార్ మాదిగ
- నవాబ్‌పేట మండల ఇన్చార్జి చిటిగిద్ద కిష్టయ్య మాదిగ,
- మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ



**వికారాబాద్ జనవరి 25(ప్రజాక్షేత్రం):**

లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయుట కోసం వికారాబాద్ లో జరిగే సన్నాహక ర్యాలీకి నియోజకవర్గ మాదిగలంతా అధిక సంఖ్యలో కదలాలని ఎం ఎస్ పి వికారాబాద్ జిల్లా నాయకులు గుట్టకింది రవి కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటాన్ని పరిగణనలోకి తీసుకుని, సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయడం కోసం కృష్ణన్న నాయకత్వంలో లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని వచ్చేనెల 7న నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గం నుంచి మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు శేఖర్ మాదిగ, రామచంద్రయ్య మాదిగ, దేవయ్య మాదిగ, రత్నం మాదిగ, యాదగిరి మాదిగ, బద్రి మాదిగ,చంద్రం మాదిగ, నవాబ్ పేట మండల ఇన్చార్జి చిటిగిద్ద కిష్టయ్య మాదిగ, మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వెయ్యిల గొంతులు..

- డబ్బు దరువు వేస్తున్న సట్ల అంజలి...



**హైదరాబాద్ జనవరి 25(ప్రజాక్షేత్రం):**

లక్ష డబ్బులు వెయ్యిల గొంతులు కార్యక్రమంలో భాగంగా ఈరోజు దరువు అంజన్న అధ్యక్షతన గండి మైసమ్మ చౌరస్తాలో బీసీ కవులు కళాకారులు. దళిత బహుజన నాయకుల సమక్షంలో అంజన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమంలో ఎస్సీ. ఎస్టీ. ఓ బి సి. మైనార్టీ. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు సట్ల అంజలి పాల్గొని డప్పు చేతబట్టి డప్పు దరువులు వేస్తూ విజయవంతం గా నిర్వహించిన. సట్ల అంజలి. దుడ్డు రాహుల్, మేకల నరసింహులు, మంచింటి అంజన్న, యాదగిరి, డప్పు రామస్వామి, ఎమ్మార్పీఎస్ రవి, దూలపల్లి కుమార్,వెంకటేష్, స్వామి, తదితరులు లక్ష డప్పులు లు వెయ్యి గొంతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం

- రక్షణ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలుకోసం యత్నం
- భారత్ , ఇండోనేసియా మధ్య పలు ఒప్పందాలు

**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**

ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్ ఇండోనేసియా నిర్ణయించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలు జరిగేలా ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. ఈ మేరకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ప్రధానిమోదీ మధ్య జరిగిన సమావేశంలో ఒప్పందం కుదిరింది. సుబియాంతో మూడు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం దిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శనివారం సమావేశం ముగిసిన అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలక భాగస్వామి అని మోదీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలను నెరపేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్, ఇండోనేసియా కలిసి పని చేయబోతున్నట్లు చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనానౌకల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర రక్షణను బలోపేతం చేసే దిశగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. కృత్రిమమేధ, ఇంటర్నెట్, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ఇరుదేశాలు పరస్పర సహకార ఒప్పందం కుదుర్చు కున్నా యి. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు ఇండో నేసియా కూడా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు సుబియాంతో అన్నారు. ఫిన్‌టెక్, ఏఐ, ఐవోటీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

# ప్రజాపాలన కాదు, ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన

- దరఖాస్తుల పేరుతో కాలం వెళ్లదీస్తున్న ప్రభుత్వం
- స్థానిక సంస్థల ఎన్నికల కోసమే డ్రామానా
- బిజెవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్

**నాంపల్లి,జనవరి 25(ప్రజాక్షేత్రం):**

ప్రజాపాలన కాదు,మీది ముమ్మాటికీ ప్రజా వ్యతిరేక పాలన అని,మీ సోకాల్డ్ ప్రజాపాలన పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంతో ఉన్నారో ఇప్పటికైనా అర్థమైందా? అని బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ విమర్శించారు.ప్రభుత్వం ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తున్న గ్రామ సభల సాక్షిగా రేవంత్ ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకత తేటతెల్లమైందన్నారు.ఊరూరా తిరగబడుతున్న జనం,ఎక్కడిక్కడ నిలదీస్తున్న ప్రజానీకాన్ని చూస్తే కాంగ్రెస్ ఏడాది పాలన పెద్ద ఫెయిల్యూర్ అని అర్థమవుతున్నందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశాల్లో బిజీగా ఉంటే ప్రజలను ఎవరు పట్టించుకోవాలె అని నిలదీశారు.ఇందిరమ్మ రాజ్యంలో పోలీసు పహారా నడుమ గ్రామ సభలు నిర్వహించాల్సిన దుస్థితి రావడం దారుణమన్నారు. పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఒకవైపు గ్రామ సభలు నిర్వహిస్తుంటే, మరోవైపు కార్యకర్తలకే పథకాలు ఇస్తామని అధికార పార్టీ ఎమ్మెల్యేలు,నాయకులు చెప్పడం సిగ్గుచేటన్నారు. అలాంటపుడు గ్రామ సభలు తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లేనా.? అర్హులైన వారికి పథకాలు ఎగ్గొడుతున్నట్లేనా?అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీలిస్తం,అధికారంలోకి వచ్చాక ఎగ్గొడుతం అన్నట్లుగా వ్యవహరిస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు.రుణమాఫీ, రైతు భరోసా పంట బోనస్, ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు.. అర్హులైన అందరికి ఇస్తామని చెప్పి ఇప్పుడు భారీ కోతలు విధిస్తే ప్రజలు తిరగబడకుండా ఏం చేస్తారని ప్రశ్నించారు.కాంగ్రెస్ నాయకుల పాపం, అధికారులకు శాపంగా మారిందని,సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొన్నదన్నారు.మీరు నిర్వహిస్తున్న గ్రామ సభలు దగా..ఆరు గ్యారెంటీలు అమలు దగా.. రుణమాఫీ చేయడం దగా..పంట బోనస్ ఇవ్వడం దగా..రైతు భరోసా అమలు దగా..రేషన్ కార్డుల జారీ దగా..ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక దగా.. అని ధ్వజమెత్తారు. ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దగాను



ప్రజలు అర్థం చేసుకున్నరు. సర్కార్ చేసిన మోసాన్ని, నయవంచనను తెలుసుకున్నరనీ తెలిపారు. ప్రశ్నించే ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తరు. అరెస్టులు చేసి నోళ్లు మూయిస్తరు.నేడు యావత్ తెలంగాణ ఏకమై మీ దుర్మార్గ పాలనను నిలదీస్తున్నది. అడుగడుగునా ప్రశ్నిస్తున్నది. మరి ఇప్పుడు వారిపై ఎన్ని కేసులు పెడతరు. ఎంత మందిని అరెస్టులు చేస్తరని నిలదీశారు.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ రాక్షస పాలనలో విసిగి, వేసారి పోయిన తెలంగాణ ప్రజలు ఉప్పెనగా ఉద్యమించకముందే కళ్లు తెరవండి. ప్రతిపక్షాల మీద బురదజల్లడం మాని పరిపాలన మీద దృష్టి సారించండని సూచించారు. ఎన్నికల హామీలో చెప్పినట్లుగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందజేయాలని ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పొలగోని శ్రీకాంత్ గౌడ్,బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్,కొత్తల్ల కొండల్, మండల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జెసిఐ 46వ అధ్యక్షుడిగా వేముల శ్రావణ్ కుమార్

- అట్టహాసంగా బాధ్యతలు స్వీకరణ
- 2025 లో ప్రజలకు తమ వంతు సేవలు

**సిరిపురం,జనవరి 25(ప్రజాక్షేత్రం):**

జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వాల్తేరు 46వ అధ్యక్షుడిగా నగరానికి చెందిన వేముల శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు శనివారం అట్టహాసంగా ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. వాల్తేర్ క్లబ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో జోన్ ప్రెసిడెంట్ సంతోష్ శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెసిఐ నూతన కార్యవర్గం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. జోన్ పరిధిలో గత ఏడాది కాలంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.గౌరవ అతిథిగా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ దేశంలో జేసీఐ తమ సేవలు అనేక రూపాల్లో కొనసాగిస్తుందన్నారు. నగర ప్రజలకు కూడా పలు సందర్భాల్లో సేవలు అందించి జేసీఐ అండగా నిలిచిందన్నారు. అంతేకాకుండా సేవలకు ప్రతిరూపంగా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తుందన్నారు.నూతన కార్యవర్గాన్ని గంట్ల శ్రీను బాబు అభినందించారు.46వ జేసీఐ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేముల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముకాకుండా తన సాయి శక్తుల జేసీఐ ను బలోపేతం చేస్తామన్నారు. ఛాంబర్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. 2025 లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ఇప్పటికే తగిన ప్రణాళిక లు సిద్ధం చేశామన్నారు.ఆందరి సహకారంతో ఆయా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.తొలుత 45 వ అధ్యక్షులు ప్రతాప్ కుమార్ నూతన అధ్యక్షులు శ్రావణ్ కుమార్ తో పదవీ ప్రమాణం చేయించగా నూతన కార్యవర్గం చేత నూతన అధ్యక్షులు శ్రావణ్ ప్రమాణం చేయించారు.



జే సి ఐ 46వ ఛాంబర్ నూతన కార్యవర్గం.

ఛాంబర్ నూతన అధ్యక్షుడిగా వేముల శ్రావణ్ కుమార్,కార్యదర్శిగా రిషి కృష్ణ కోశాధికారిగా మిత్ర తేజతో పాటు మరో 12 మంది నూతన కార్యవర్గంగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ తో పాటు నూతన కార్యవర్గాన్ని పలువురు ఘనంగా సత్కరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ఒబేద్ పూర్వపు అధ్యక్షులు డివి సతీష్,బొడ్డు రఘు,వినీత్ జైన్,ఎస్ సతీష్ సాయినాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే బడ్జెట్‌లో ఉపాధి నిధులు లక్ష కోట్లు కేటాయించాలి

- 200 రోజులు పనులు కల్పించి 600 వేతనం ఇవ్వాలి
- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న డిమాండ్



**ఓర్వకల్,జనవరి 25 (ప్రజాక్షేత్రం):**

ఓర్వకల్ మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ.... బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు పొమ్మన లేక పొగ పెట్టిన సందంగా ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు చేసి కూలీల కడుపు కొట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని విమర్శించారు రోజు కూలి 300 రూపాయలు మాత్రమే ఉందని అది కూడా కూలీలకు పడటం లేదని 150 నుండి 200 వరకు మాత్రమే కూలి పడుతుందని కుటుంబం పోషించేందుకు ఏమాత్రం సరిపోవటం లేదని అన్నారు. ఇప్పటికే పశ్చిమ ప్రాంతంలో కూలీలు సరిపోక పనులు లేక సుదూర ప్రాంతాలకు గుంటూరు బెంగళూరు హైదరాబాద్ వంటి నగరాలకు వలసలు పోతున్నారని వలసలను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చేద్దామని విమర్శించారు ఇప్పటికైనా స్పందించి 100 రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాలకు అదనంగా 100 రోజులు పనులు కల్పించాలని రోజుకూలే 600 రూపాయలు ఇవ్వాలని పనిముట్లు పార సలిక గంప ఇవ్వాలని మరి కొన్ని రోజులు పోతే పొలం పనులు ముగించుకొని ఎక్కువమంది పనిలోకి వస్తారని ఎండలు ముదురుతున్నాయని, వడదెబ్బ బారిన పడకుండా నీడ టెంట్లు మెడికల్ కిట్లు మజ్జిగ ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉపాధి కూలీలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ కూలీలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు

- మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వరించింది....



**హైదరాబాద్ జనవరి 25(ప్రజాక్షేత్రం):**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అవార్డు వరించింది. ఏపీ, తెలంగాణలో ఆయన చేసిన సామాజిక సేవలకు అత్యంత ప్రతిష్టాత్మకమైన పురస్కారం లభించింది. గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్రప్రభుత్వం పద్మ అవార్డులను ప్రకటించింది. ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ, మందకృష్ణ మాదిగతో పాటు పలువురు తెలుగువాళ్లకు సైతం పద్మ అవార్డులు దక్కాయి. దీంతో మందకృష్ణ మాదిగ అనుచరులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన కేంద్రానికి ధన్యవాదాలు చెబుతున్నారు. కాగా వరంగల్ జిల్లా హంటర్ రోడ్డు శాయంపేటకు చెందిన మందకృష్ణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ని ఏర్పాటు చేశారు. 1994లో ప్రకాశం జిల్లాలోని చిన్నగ్రామం ఈదుమూడి నుంచి 20 మంది యువకులతో 'మాదిగ దండోరా' అంటూ పోరాటం సాగించారు. ఎస్సీ వర్గీకరణ జరగాలని సుదీర్ఘ కాలం ఉద్యమం చేశారు. ఆయన చేసిన పోరాట ఫలితంగా ఎస్సీ వరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాయి. ఇటీవల ప్రధాని మోడీ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. త్వరలో ఎస్సీ వర్గీకరణ జరిగే అవకాశం ఉంది.

# జనవరి 28న చలో మహేశ్వరం

- వేల గొంతులు లక్షల డప్పులు సన్నాహక ప్రదర్శన విజయవంతం చేద్దాం
- కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు
- బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ శంకర్ పల్లి మండల అధ్యక్షులు





**శంకర్ పల్లి జనవరి 25(ప్రజాక్షేత్రం):**

దొంతన్ పల్లి, గోపూలరం, గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అశోక్, రాజు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన తో మాదిగ వాడల్లో గడపగడప ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న మందకృష్ణ మాదిగ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పులనే కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం జనవరి 28న మహేశ్వరంలో రంగారెడ్డి జిల్లా స్థాయి వెయ్యి గొంతులు లక్ష డప్పుల సన్నాహక మహా ప్రదర్శను విజయవంతం చేయాలని పిలుపు నివ్వడం జరిగింది. అదేవిధంగా గ్రామం నుండి ప్రతి మాదిగ బిడ్డ హైదరాబాద్ తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ వచ్చే ప్రతి ఒక్కరు తన సంకకు డప్పు వేసుకొని రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. మాదిగ సంస్కృతి అయిన మన ఆయుధం డప్పు ఈ డప్పు శబ్దంతోనే వర్గీకరణ వ్యతిరేకుల గుండె ఆగేలా వెయ్యి గొంతులు లక్ష డప్పులతో సమాధానం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం కాబట్టి ప్రతి కుటుంబం సంకకు డప్పు వేసుకొని హైదరాబాదు తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సినియర్ నాయకులు లో లక్ష్మయ్య, నర్సింలు, సంజీవ రామచంద్రర్,గొట్టయ్య, సామయ్య యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మోసం చేసేందుకు కాంగ్రెస్ కుట్రలు

- స్థానిక ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎర్రబెల్లి దయాకర్‌రావు




**వరంగల్,ప్రజాక్షేత్రం:**

స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందు వల్లే కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోస్తున్నదని మాజీ మంత్రి ఎర్ర బెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజా దర్బార్, గ్రామసభలు, ఇంటింటికీ తిరిగి మూడు విడుతలుగా ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకున్నారని, కానీ ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారునికి కూడా న్యాయం జరుగలేదని విమర్శించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ప్రజలు ఆశలో ఉన్నారని చెప్పారు. వరంగల్‌లో పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాది కాలం పాటు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ప్రజలు నిలదీస్తున్నారని చెప్పారు. రుణమాఫీ విషయంలో ముఖ్య మంత్రి, మంత్రుల మాటలకు పొంతన లేదని మండి పడ్డారు. గ్రామ సభలన్నీ అట్టర్ ఫ్లాప్ అయ్యాయని, ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందని విమర్శించారు. మంత్రులు, ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలకు పోయి నీతులు చెబుతున్నారని ఎద్దేవాచేశారు. దావోస్ పెట్టుబడులు శుద్ధ అబద్ధమని, రేవంత్ రెడ్డి మాటలన్నీ బోగస్ అని చెప్పారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను అబద్ధపు మాటలతో మోసం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిమ్మిక్కులు చేయాలని చూస్తున్నాడని మండిపడ్డారు. పోలీసులు, అధికారులను కార్యకర్తలుగా వాడుకుంటున్నారని చెప్పారు. ఇకనైనా హామీలన్నీ అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. కరీంనగర్ కలెక్టర్‌పై మంత్రి పొంగులేటి వ్యాఖ్యలను ఖండిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ అన్నారు. చిల్లర మాటలు మాట్లాడే కాంగ్రెస్ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ప్రజల తిరుగుబాటు ఎలా ఉంటుందో కాంగ్రెస్‌కు తెలుస్తుందన్నారు. భౌతిక దాడులు చేస్తా మనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అబద్ధపు మాటలు, కుట్రలు, కుతంత్రాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని నన్నపనేని నరేందర్ అన్నారు. కొండా సురేఖకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన అభివృద్ధి పనులకే మళ్లీ కొబ్బరికాయలు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. గ్రామసభల్లో లబ్ధిదారులను ఎలా ఎంపిక చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇస్తామన్న హామీలు ఒక్కటి కూడా నెరవేరడం లేదని చెప్పారు. వరంగల్‌లో ప్రజా పాలన కాదని, ప్రజా కంటక పాలన కొనసాగుతున్నదని విమర్శించారు. పట్టణంలో కనీసం మంచినీటి సరఫరా కూడా సరిగ్గా చేయడం లేదంటూ మండిపడ్డారు.

# సైఫ్ దాడి కేసులో దర్యాప్తు ముమ్మరం

- సైఫ్ బ్లడ్ శాంపిల్స్ సేకరణ
- సైఫ్ దుస్తులు, నిందితులు దుస్తులు స్వాధీనం

**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**




బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి కేసులో విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ఇప్పటికే నటుడి వాంగ్మూలం తీసుకున్న పోలీసులు.. తాజాగా సైఫ్ బ్లడ్ శాంపిల్స్‌ను సేకరించారు. ఘటన సమయంలో ఆయన ధరించిన దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు, నేరం జరిగిన రోజు నిందితుడు మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహబాద్ ధరించిన దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. 16వ తేదీ జరిగిన ఘటనలో నిందితుడి దుస్తులపై రక్తపు మరకలు ఉన్నాయని, అవి సైఫ్‌వేనా కాదా అని తెలుసుకునేందుకు పోలీసులు శాంపిల్స్‌ను కలెక్ట్ చేశారు. సైఫ్ దుస్తులు, రక్త నమూనాలతోపాటు నిందితుడి దుస్తులను ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీకి పంపించారు. ఇక దాడి కేసును పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. సైఫ్ కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆయన భార్య కరీనా కపూర్ పాత్రపైనా దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై కరీనా కపూర్ చెప్పిన వివరాలకు, ఘటన తీరుకు పొంతన కుదరలేదని తెలుస్తున్నది. సైఫ్ పై దాడి జరిగిన సమయంలో కరీనా ఇంట్లోనే ఉంది. ఇంట్లోకి ఒక వ్యక్తి ప్రవేశించాడని, పనిమనిషిపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో అతన్ని ప్రతిఘటించే క్రమంలో సైఫ్‌పై దాడి జరిగిందని కరీనా చెప్తూ వచ్చారు. దుండగుడిని గదిలో బంధించామని, తర్వాత అతడు తప్పించుకుపోయాడని పోలీసులకు చెప్పారు. అయితే, పోలీసులు సీన్ రీ క్రియేట్ చేయగా.. ఘటన తీరుకు, సైఫ్ ఇంట్లో వాళ్లు చెప్తున్న సమాచారానికి పొంతన లేదని తెలుస్తున్నది. కరీనా, పని మనిషిని వేర్వేరుగా విచారించి, తర్వాత ఇద్దరిని కలిపి విచారించాలని పోలీసులు భావిస్తున్నారు. అత్యంత భద్రతతో కూడిన అపార్ట్‌మెంట్‌లోకి కుటుంబ సభ్యులు లేదా పనివారి సాయం లేకుండా కొత్త వ్యక్తి ప్రవేశించే అవకాశం లేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ

# వినూత్న నిరసన

- యమూనా నదిలో కేజ్రీవాల్ కటౌట్ ముంచి నిరసన
- యమూనా నదిని శుభ్రం చేస్తానని కేజ్రీవాల్ హామీ ఏమైందని చురకలు

**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం:**



దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. దీంతో అధికారంలో ఉన్న ఆప్, ప్రతిపక్ష బీజేపీ మధ్య రాజకీయ విమర్శలు తీవ్రమయ్యాయి. యమునా నది కాలుష్యంపై బీజేపీ అభ్యర్థి పర్వే ష్ వర్మ వినూత్నంగా నిరసన తెలిపారు. ఆప్ అధి నేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కటౌట్‌ను కలుషిత యమునా నదిలో ముంచారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కేజ్రీవాల్‌పై పోటీ చేస్తున్న పర్వేష్ వర్మ యమునా నది కాలుష్యంపై తన ప్రచారంలో దృష్టిసారించారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పార్టీ నేతలు, మీడియాతో కలిసి రెండు బోటుల్లో యమునా నదిలోకి వెళ్లారు. 'నేను విఫలమయ్యా. నాకు ఓటు వేయవద్దు. 2025 నాటికి యమునా నదిని శుభ్రం చేయడంలో నేను విఫలమయ్యా' అని ఉన్న కేజ్రీవాల్ పెద్ద కటౌట్‌ను యమునా నదిలో పలుమార్లు ముంచారు. కాగా, ఈ సందర్భంగా మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ మండిపడ్డారు. కలుషిత యమునా నదిని శుభ్రం చేస్తామని ఇచ్చిన హామీని ఆప్ నెరవేర్చలేదని విమర్శించారు. 'తల్లి యమునా నీటిని మనం పూర్తిగా శుభ్రం చేయగలం. దానిని శుభ్రం చేయడం రాకెట్ సైన్స్ కాదు. యంత్రాల ద్వారా బురదను తొలగించాలి. మురుగునీరు, నీటి శుద్ధి ప్లాంట్లను నిర్మించాలి. ప్రధాని మోదీ సబర్మతి నదీ తీరాన్ని నిర్మించినట్లే, యమునా నదీ తీరాన్ని కూడా అదే విధంగా నిర్మించవచ్చు. పదకొండు సంవత్సరాలు చాలా ఎక్కువ సమయం' అని వర్మ అన్నారు. మరోవైపు అరవింద్ కేజ్రీవాల్ భారీ కటౌట్‌ను పర్వేష్ వర్మ యమునా నదిలో ముంచిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# అమెజాన్ గిఫ్ట్ కూపన్ల వ్యవహారం

- వాడుకునే వీలు లేకుండా చేయడం దారుణం
- ఎక్స్ వేదికగా స్పందించిన డిప్యూటీ సిఎం పవన్



**అమరావతి,ప్రజాక్షేత్రం:**

అమెజాన్ సంస్థ గిఫ్ట్ కార్డుల పేరిట ప్రజల సొమ్ము దోచుకుంటోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు పవన్. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన తన సిబ్బంది సైతం ఈ దోపిడీకి గురయ్యారని అన్నారు. ఒక సంవత్సరం గడువుతో కస్టమర్లకు గిఫ్ట్ కార్డులు ఇచ్చిన అమెజాన్.. గడువు తీరాక కస్టమర్లు గిఫ్ట్ కార్డులు వాడుకునే వీలు లేకుండా డార్మాంట్ అకౌంట్స్ కి కన్వర్ట్ చేసిందని మండిపడ్డారు. 295 మిలియన్ మందికి పైగా ఈ కామర్స్ యూజర్లు ఉన్న ఇండియాలో సుమారు ఒక మిలియన్ కి పైగా యూజర్లు అమెజాన్ గిఫ్ట్ కార్డులు కొన్నారని అన్నారు.. ఆర్బీఐ ప్రీపెయిడ్ పేమెంట్స్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం ప్రకారం.. పీపీఐలు కనీసం ఒక ఏడాది గడువుతో ఉండాలని.. గడువు తీరాక ఇనాక్టివ్ గా ఉన్న అకౌంట్లను కస్టమర్లకు ముందస్తు నోటీసులు ఇచ్చిన తర్వాతనే డీయాక్టివేట్ చేయాలని అన్నారు పవన్. అకౌంట్ డీయాక్టివేట్ చేసాక సదరు సొమ్మును కస్టమర్ అకౌంట్ ట్రాన్స్ఫర్ చేయాలన్న ఆర్బీఐ నిబంధనను గుర్తు చేసిన పవన్.. ఈ కామర్స్ సంస్థలు ఇలాంటి అంశాల్లో పారదర్శకత పాటించాలని అన్నారు. కస్టమర్లను అనవసర నష్టాల నుంచి రక్షించాలని ఈ కామర్స్ సంస్థలను ట్వీట్ ద్వారా కోరారు. అమెజాన్ గిఫ్ట్ కార్డ్ వినియోగదారులు లేవనెత్తిన కొన్ని ఫిర్యాదులు ఆలస్యంగా తన దృష్టికి వచ్చాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అమెజాన్ వినియోగదారుల గడువు ముగిసిన బహుమతి కార్డ్ బ్యాలెన్స్ వారి ఖాతాల్లోకి పోతుందని గుర్తించామని అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ స్పందించారు. తన ఆఫీసు కూడా గడువు ముగిసిన బహుమతి కార్డ్ల నుంచి కోల్పోయిన బ్యాలెన్స్‌ల సమస్యను ఎదుర్కొందని చెప్పారు. చాలా మంది వినియోగదారులు కష్టపడి సంపాదించిన డబ్బు ఇలా నష్టపోతున్నారని పవన్ కల్యాణ్ అన్నారు. 295 మిలియన్లకు పైగా భారతీయులు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను చురుకుగా ఉపయోగిస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. 1 బిలియన్ గిఫ్ట్ కార్డ్లు అమెజాన్ ఇండియాలోనే కొనుగోలు చేయబడ్డాయన్నారు. ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాలపై ఖీఃఎ మార్గదర్శకాల ప్రకారం, అన్ని ఖఖఎలు తప్పనిసరిగా కనీసం ఒక సంవత్సరం చెల్లుబాటును కలిగి ఉండాలని పవన్ కల్యాణ్ తెలిపారు. ఒక సంవత్సరం పాటు ఇన్‌యాక్టివ్‌గా ఉన్నట్లయితే, ఖాతాను ముందస్తు నోటీసు ఇచ్చిన తర్వాత మాత్రమే డియాక్టివేట్ చేయాలని చెప్పారు. బ్యాలెన్స్ మూలానికి తిరిగి చెల్లించబడుతుంది లేదా ఐజఅ-లింక్డ్ బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయబడుతుందని అన్నారు. అనవసరమైన నష్టాల నుంచి వినియోగదారులను రక్షించేలా, న్యాయబద్ధంగా ఉండేలా చూడాలని అమెజాన్ వంటి ప్లాట్ పారాలను కోరుతున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## పోచారంలో అక్రమాల కూల్చివేత



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి దివ్యానగర్‌లో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ఇక్కడి లేఅవుట్స్‌లో రహదారికి అడ్డుగా నిర్మించిన ప్రహరీ గోడలను సిబ్బంది కూల్చివేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఈ నెల 12న హైడ్రా కమిషనర్ రంగనాథ్ దివ్యానగర్ లేఅవుట్స్‌ను పరిశీలించారు. అక్రమ కట్టడాల నిర్మాణంపై ఆరా తీశారు. అధికారులు సర్వే చేసి ప్రభుత్వ స్థలంలో ప్రహరీ నిర్మించారని గుర్తించారు. తాజాగా శనివారం వాటి కూల్చివేతలు చేపట్టారు.

## అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

- గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి వెల్లడి

**విజయవాడ,ప్రజాక్షేత్రం:**



అర్హులందరికీ ఇళ్లు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. శని వారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ .. గత ప్రభుత్వంలో రూ.వేల కోట్లు దారి మళ్లించారని విమర్శించారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక 1.14 లక్షల ఇళ్లు నిర్మించామన్నారు. తణుకు మండలం తేతలిలో ఫిబ్రవరి 1న సీఎం చంద్రబాబు చేతుల మీదుగా లబ్దిదారులకు ఇళ్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. 'గృహ నిర్మాణానికి ఆర్నెల్లలో రూ.502 కోట్లు ఖర్చు చేశాం. ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా.. రూ.502 కోట్లు ఖర్చు పెట్టాం. పీఎంఏవై కింద మార్చిలోపు 7లక్షల ఇళ్లు నిర్మించాలనేది లక్ష్యం. పీఎంఏవై రెండో విడతలో 6 లక్షల ఇళ్లు పూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం. గ్రామీణ పేదలకు 3 సెంట్లు, పట్టణ పేదలకు 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తాం. ఇళ్ల స్థలాల పంపిణీకి త్వరలో విధివిధానాలు ఖరారు చేస్తాం. విజయసాయికి చేసిన తప్పులు తెలుసు కాబట్టే రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో మా పార్టీకి సంబంధం లేదు. రాబోయే రోజుల్లో వైకాపా ఖాళీ అవుతుందని పార్థసారథి అన్నారు.